ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
బుధవారం 12-11-2025 పేజీలు : 8



## హనుమకొండ జిల్లాలో పోడు భూముల.. కుంభకోణం

### 22 మంది అరెస్టు.. వెల్లడించిన డీసీపీ అంకిత్ కుమార్ ..

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 11 (ప్రజాజ్యోతి) :
హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిని 12 మంది నకిలీ రైతుల పేర్లతో కాజేస్తున్న 22 మంది ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.1.07 కోట్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిలో ఇద్దరు వ్యవసాయ శాఖ అధికారులు కూడా ఉన్నారని డీసీపీ అంకిత్ కుమార్ తెలిపారు.ప్రస్తుత కేసులో ప్రధాన నిందితుడు బెజ్జంకి శ్రీనివాస్ రబీ సీజన్ సమయంలో బండ లలితతో పరిచయం ఏర్పరచుకొని, ఆమెతో పాటు ట్యాబ్ ఆపరేటర్ చరణ్ సింగ్ సహకారంతో నకిలీ పంట వివరాలు నమోదు చేసి, ప్రభుత్వ నిధులను అక్రమంగా పొందినట్లు దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు (బండ లలిత, చరణ్ సింగ్) ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున కమీషన్, బెజ్జంకి శ్రీనివాస్ ఒక్కో క్వింటాకు రూ.500 బోనస్, రూ.50 మిల్లింగ్ చార్జీ రూపంలో లాభం పొందేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మొత్తం 8,049 క్వింటాళ్లపై రూ. 2.10 కోట్లు విలువైన నిధులు అక్రమంగా పొందినట్లు తేలింది.ఇందులో భాగంగా బెజ్జంకి శ్రీనివాస్ తన కుటుంబ సభ్యులు, బంధువులు 12 మందిని నకిలీ రైతులుగా చూపించి, శాయంపేట మండల పరిధిలోని 278 ఎకరాల ప్రభుత్వ పోడు భూమిలో వరి పంట పండించినట్లు తప్పుడు వివరాలు సమర్పించాడు. టోకెన్ బుక్స్ నకిలీగా వ్రాసి, మండల ఏఈఓ, ఏఓ లాగిన్ ఐడీ ల ద్వారా నకిలీ ఎంట్రీలు చేశాడు.దాంతో ప్రభుత్వ కార్పొరేషన్ నిధి నుండి ఈ నకిలీ రైతుల 12 మంది అకౌంట్లలో రూ.1.86 కోట్లు, అదనంగా బండ లలిత, చరణ్ సింగ్, బండ రజినీకర్ రెడ్డి అకౌంట్లలో రూ.24




లక్షలు జమ అయ్యాయి. మొత్తం 15 మంది పేర్లపై 314 ఎకరాలకు, 9,100 క్వింటాళ్లకు గాను రూ.2.10 కోట్లు మోసపూరితంగా పొందినట్లు నిర్ధారణ అయింది.

**నిందితుల లాభం ఇలా ఉంది:**
బండ లలిత, చరణ్ సింగ్ ఒక్కో క్వింటాకు రూ.120 చొప్పున మొత్తం రూ.10.92 లక్షలు బెజ్జంకి శ్రీనివాస్ బోనస్ రూ.500 చొప్పున రూ.45 లక్షలు, మిల్లింగ్ చార్జ్ రూ.50 చొప్పున రూ.4.5 లక్షలు,
తర్వాత బెజ్జంకి శ్రీనివాస్ రూ.1.32 కోట్లు డ్రా చేసి, అందులో భాగంగా రూ.32 లక్షలు (రిజిస్ట్రేషన్ ఖర్చులతో కలిపి) వెచ్చించి కమలాపూర్ మండలం, పంగిడిపల్లి గ్రామం, సర్వే నం.25/ఎఫ్ లో ఒక ఎకరం భూమి తన కుమారులు బెజ్జంకి పున్నం చారి, బెజ్జంకి శివ కుమార్ పేర్లపై కొనుగోలు చేశాడు.రూ.8 లక్షలు వెచ్చించి టాటా నెక్సాన్ (టీఎస్ 08 జేఆర్ 2471) కారు కొనుగోలు చేశాడు.రూ.1.06 కోట్లు ఖర్చు చేసి గత సీజన్, ప్రస్తుత సీజన్ షార్టేజ్ ధాన్యం కొనుగోలు చేశాడు.లారీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ సుదాటి రాజేశ్వర్ రావు రూ.4 లక్షలు సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్‌కు తిరిగి చెల్లించాడు. దర్యాప్తు సమయంలో రూ.54 లక్షలు నిందితుల బ్యాంక్ అకౌంట్లలో ఫ్రీజ్ చేయబడ్డాయి. అదనంగా రూ.9.50 లక్షల నగదు,రూ.8 లక్షల విలువైన టాటా నెక్సాన్ కారు,ఆర్సీ, రూ.32 లక్షల విలువైన భూమి పత్రాలు స్వాధీనం చేయబడ్డాయి.దర్యాప్తు లో భాగంగా మొత్తం రూ.1,07,84,134/- విలువైన ఆస్తులు, నగదు స్వాధీనం చేయడం జరిగిందని డీసీపీ తెలిపారు.

## రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను పరిష్కరించాలి

### ఎమ్మార్వో,ఆర్డీవో లను ఆదేశించిన కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ 11 నవంబర్ (ప్రజాజ్యోతి):
రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తహసీల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల తహసిల్దార్లతో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యల నిమిత్తం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు సాదాబైనామా దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మిగతా 7లో...

## కేటీపిపిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్
- కేటిపిపి లో అన్ని విభాగాల పరిశీలన ప్లాంట్ల నిర్వహణపై సంతృప్తి
డి ఏవి పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టు ప్రారంభోత్సవం

3 లో..



# మౌలానా అబుల్ కలాం ఆజాద్ యంతి వేడుకలు

-ఘనంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి):**జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి 137వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మైనారిటీ వెల్ఫేర్ డే మరియు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి జడ్పీ సీఈవో మరియు డీఆర్డిఏ ఇన్చార్జి పి డి రామ్ రెడ్డి తో పాటు వివిధ జిల్లా అధికారులు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడమైనది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత, భారత దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా పని చేశారు. వారు మక్కా లో జన్మించారని వారి జన్మ స్థలం మక్కా లో జన్మించడం లోనే వారు మహోన్నతమైన వ్యక్తి గా కీర్తింప బడ్డారని కొనియాడారు. ఆయన చేసిన సేవలకు భారత రత్న అవార్డును గ్రహీతగా పేరు గాంచి ఉందని, అతని సేవలను గుర్తించి భారతదేశ చరిత్రలో తన జ్ఞానం, కార్యాచరణ, విశ్వాసం, సంకల్పం మరియు త్యాగం తో ఒక ప్రకాశవంతమైన అధ్యాయాన్ని లిఖించిన వ్యక్తి గురించి చర్చించడం గౌరవంగా ఉందని తెలియ చేసారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితాన్ని అందరు తన ఆశయాలను ఆదర్శంగా తెసుకోవాలని మరియు అమలు చేయాలని అన్నారు.ఆయన విద్యను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవడానికి కృషి చేశారు. ఆయన నాయకత్వంలోనే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి) మరియు ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ ఐ టి ఎస్) వంటి ప్రముఖ విద్యా సంస్థలు స్థాపించబడ్డాయి అని తెలియచేసినారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి మాట్లాడుతూ వారు భారత దేశ అభివృద్ధికి వెల లేని సేవ చేశారని వారి సేవలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి 17 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరు నిర్బంధ విద్య చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో రామిరెడ్డి మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ కులమతాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా తన ఆలోచనలను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లి విద్య అనేది అందరికీ అందుబాటులో ఉండేలా సంస్కరణ తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రి గ్రామాల నా అబ్దుల్ కలాం ఆజాద్ చేసిన సంస్కరణలు మనం ఈ రోజు అనుభవిస్తున్నామని ఒకప్పుడు పలక బలపం పట్టి చదివిన ప్రతి విద్యార్థిని విద్యావంతులు గా చూడగలిగా కానీ ప్రస్తుతం టెక్నాలజీ డెవలప్మెంట్ డిజిటల్ దాష్ బోర్డుపై విద్యాభ్యసన చేయుచున్నామన్నారు. ఈ ఈ కార్యక్రమంలో డిసిఓ నీరజ, డిబిసిడిఓ పుష్పలత, జెడి హార్టికల్చర్ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏ వో విశ్వ ప్రసాద్, మరియు సంబంధిత జిల్లా అధికారులు కలెక్టర్, సెక్షన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు

**కాల్వ శ్రీరాంపూర్. నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్. మండలంలోని. చిన్న రాతుపల్లి. గ్రామ క్రాస్ వద్ద. ఏ. ఎస్ .ఐ. నీలిమ ఆధ్వర్యంలో. మంగళవారం రోజున. పోలీసులు. ఆకస్మిక తనిఖీ చేశారు. లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అదనంగా మరో 800 మెగావాట్ల ప్లాంట్ ను నిర్మించాలి

**సాధారణ బదిలీలకు అవకాశం కల్పించాలి**

**ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జెన్ కో సిఎండి ని కలిసిన టీజీపీఈఏ నాయకులు**

**పలు అంశాలపై వినతి**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్11 :** అదనంగా మరో 800 మెగావాట్ల ప్లాంట్ ను నిర్మించాలని సాధారణ బదిలీలకు అవకాశం కల్పించాలని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి సందర్శనకు వచ్చిన రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జెన్ కో సిఎండి శ్రీ హరీష్ లను మంగళవారం టీజీ పిఈఏ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. సాధారణ బదిలీలు చాలా సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వ్యక్తిగత కారణాలు తీవ్రమైన వైద్య కారణాల వల్ల విద్యుత్ సౌధకు బదిలీల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు చాలా మంది ఉన్నారని టీజీ జెన్ కోలో పనిచేస్తున్న ఇంజనీర్లకు విద్యుత్ సౌధకు సాధారణ బదిలీలను అమలు చేయడానికి ఏర్పాట్లు చేయాలని ఈ సంఘం యాజమాన్యానికి ప్రాతినిధ్యం వహిస్తోందని. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ఇంజనీర్లకు సాధారణ బదిలీలను అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.కొత్తగా 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన



ప్రాజెక్టుని ఏర్పాటు చేయడంతో పాటు 500, 600 మెగావాట్ల ప్లాంట్లను విస్తరించాలని ఈ ప్రాంతంలో అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని వినతిలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో తరిగొప్పులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**మండల ప్రజల చిరకాల కోరిక సాకారం- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వగలబోయిన యాదగిరి**

**తరిగొప్పుల నవంబర్ 11 ప్రజాజ్యోతి :** మండలం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజా సేవలలో అభివృద్ధి జరగకపోవడంతో మండల ప్రజలు ఎదురుచూస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోరికను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చింది. ఈ అంశాన్ని జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన విషయాన్ని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి చేరవేయడం తో ప్రభుత్వం వెంటనే స్పందించి తరిగొప్పుల మండల కేంద్రానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేసింది.ఈ మంజూరుకు అనుగుణంగా నేడు రెవెన్యూ అధికారులు, మండల అభివృద్ధి అధికారి, గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో సర్వే నెంబర్ 275లోని సుమారు 1.10 గుంటల ప్రభుత్వ భూమిని జిల్లా వైద్య ఆరోగ్యాధికారుల కార్యాలయానికి అధికారికంగా స్వాధీనపరిచారు. భూస్వాధీనం పూర్తికావడంతో ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి మార్గం సుగమమైంది.మండల ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడంలో కీలకపాత్ర పోషించిన నాయకత్వానికి తరిగొప్పుల మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ మాట్లాడుతూ "సాధారణ ప్రజలకు అందుబాటులో ఆరోగ్య సేవలు ఉండాలి అన్నది ప్రభుత్వం మొదటి లక్ష్యం. పల్లెల్లో వైద్య సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం గంభీరంగా కృషి చేస్తోంది. తరిగొప్పులలో పీహెచ్సీ స్థాపనతో గర్భిణులు, పిల్లలు, వృద్ధులు అందరికీ ఎంతో మేలు



కలగనుంది. గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న ఈ మంచి నిర్ణయం అభినందనీయమైంది" అని అన్నారు.అలాగే జిల్లా అధ్యక్షులు కొమ్మూరి పై ప్రశంసలు కురిపిస్తూ,"తరిగొప్పుల పీహెచ్సీ కోసం కొమ్మూరి నిర్విరామంగా చేసిన కృషి ఫలించింది. ప్రజల సమస్యలను ప్రభుత్వం దాకా తీసుకెళ్లి సానుకూల ఫలితాలు సాధించగల నాయకత్వం కొమ్మూరిదే. ప్రజల కోసం పోరాడే వ్యక్తి ఎప్పుడూ ముందుంటాడు ఆబాధ్యతను నిజాయితీగా నెరవేర్చారు" అని అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పందుగ కనుకయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎరవెల్లి పోషయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మంద చంద్రయ్య, మాజీ వార్డు సభ్యుడు దామర జోసెఫ్, సీనియర్ నాయకులు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎడ్ల నవీన్ దామర లూకా, దామెర ప్రసాద్, కొయ్యడ చంద్రమౌళి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మైనార్టీ బాలికల గురుకులంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు

**వెంకటాపూర్/ ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో ఉన్న మైనార్టీ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వందన ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు జిల్లా డిఐఈఓ చంద్రకళ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో,ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు.కళాశాలలో ఉన్నత చదువులు చదువుకున్న అధ్యాపకులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వారి నేతృత్వంలో చదువులో ముందుండాలని అన్నారు. ఎవరికైనా విద్యలో ఎలాంటి సమస్యవచ్చినా సంబంధిత అధ్యాపకుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు నేటి సమాజం పట్ల



అవగాహన కలిగి ఉండాలని,అదేవిధంగా విద్యార్థులు విద్య ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అన్నారు. ఈకార్యక్రమంలోభాగంగావిద్యార్థులువివిధసాంస్కృతికకార్యక్రమాలనుప్రదర్శించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలుఅందరినీఎంతగానోఅలరించాయి.ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపిపిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలి

**రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్-కేటిపిపి లో అన్ని విభాగాల పరిశీలన ప్లాంట్ల నిర్వహణపై సంతృప్తి**

**డి ఏవి పాఠశాలలో బాస్కెట్ బాల్ కోర్టు ప్రారంభోత్సవం**





**గణపురం ప్రజాజ్యోతి నవంబర్11:** కెటిపిపిలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించాలని భద్రతా ప్రమాణాలతో నాణ్యమైన విద్యుత్తును ఉత్పత్తి చేయాలనిరాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అన్నారు. మండలంలోని చెల్పూర్ కెటిపిపి 1, 2 యూనిట్లను మంగళవారం రాత్రి రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ పరిశీలించారు. ఆయనతో పాటు జెన్ కో సిఎండి శ్రీ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యుత్ ఉత్పత్తి స్థితిగతులు, యూనిట్ల పనితీరు, బొగ్గు సరఫరా,యంత్రాంగ నిర్వహణపై అధికారులు వివరాలు తెలిపారు. ఉత్పత్తి నిరాటంకంగా కొనసాగేందుకు కావాల్సిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సూచించారు. భద్రతా ప్రమాణాలు, నిర్వహణ ప్రణాళిక, యంత్రాల పనితీరును పర్యవేక్షించి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. తరువాత బొగ్గు నిల్వలు, బాయిలర్ సెక్షన్, కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అధికారులు మెరుగుదలకు సంబంధించి పలు సూచనలు చేశారు. విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు సిబ్బందిని ప్రశంసిస్తూ, యూనిట్లు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఈడి లక్ష్మయ్య, సిఈ శ్రీ ప్రకాష్,ఎస్ ఈ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. బాస్కెట్ బాల్ కోర్టుకు ప్రారంభోత్సవం కెటిపిపి కాలనీ డి ఏ వి ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, జెన్కో సీఎండి హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బాస్కెట్ బాల్ వేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను గుర్తించి, వారిలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆరోగ్య ధోరణి, జట్టు భావన పెంపొందుతుందని పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఆధునిక సదుపాయాలతో కోర్టు నిర్మాణం చేసినందుకు అధికారులు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో థర్మల్ డైరెక్టర్ రాజ శేఖర్ రెడ్డి,జెన్ కో ఈడీ లక్ష్మయ్య, సీఈ శ్రీ ప్రకాశ్ డి ఏ వి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి-నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలి**

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్11:** గణపురం మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజల సహకరించాలని సీసీ కెమెరాలు ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. మంగళవారం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామపంచాయతీలో గ్రామస్థుల సహకారంతో నేరాలను నివారించడానికి 16 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు గ్రామస్తులు ముందుకు రావడంతో ఇందులో భాగంగా సీసీ కెమెరాల టెక్నీషియన్ కు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందస్తుగా గ్రామస్తుల ద్వారా సేకరించిన రూ. 50వేలను అందజేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపురం మండల రిధిలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసే సీసీ కెమెరా లను అనుసంధానం చేస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని దొంగతనాలను, నేరాలను నివారించడానికి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ఇందుకు గణపురం మండల ప్రజలందరూ స్వచ్ఛందంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత ముందుకు వచ్చి గ్రామస్థులను చైతన్యపరిచి సీసీ కెమెరాల ఏర్పాటులో భాగస్వామ్యం చేయాలని ఎస్ఐ కోరారు.

# బిఆర్ఎస్ గణపురం పట్టణ అధ్యక్షునిగా హాఫీజ్

**బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్11 :** గణపురం పట్టణ అధ్యక్షునిగా ఎస్కే హాఫీజ్ ని ఎన్నుకున్నట్లు పార్టీ స్థానిక ఎన్నికల ఇంచార్జ్ లు ప్రకటించారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారి ఆదేశాల మేరకుబి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షునిగా ఎస్ కే హాఫీజ్ ని, ప్రధాన కారుదర్శిగా వల్లెపు జైపాల్, ఉపాధ్యక్షునిగా తరాల చక్రి ని ఎన్నుకున్నారు.... కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు,సోసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కొండాపురం మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,కర్కపల్లి మాజీ సర్పంచ్ పెంచాల రవీందర్ పటేల్,సీనియర్ నాయకులు గంజి జన్నయ్య, పాశికంటి రామకృష్ణ, తంగళ్లపెల్లి వెంకన్న,గాజర్ల చింటూ గౌడ్,మామిండ్ల సాంబయ్య, ఇమ్రాన్, మార్క సాయి గౌడ్, వడ్ల యాదగిరి,వాజిత్,జయపాల్,జగదీష్,చక్రి,అభి,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయించిన వారిని బైండోవర్ చేసిన ఎస్ఐ వెంకటేష్

**గుడుంబా అమ్మితే వారికి వర్తించే ప్రభుత్వ పథకాలను తొలగించడం జరుగుతుందని ఎమ్మార్వో సర్వర్ హెచ్చరించారు**



**కన్నాయిగూడెం, నవంబర్ 11( ప్రజా జ్యోతి):** గుడుంబా విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు, వారిని మంగళవారం రోజున తాసిల్దార్ ఆఫీస్ నందు మరో గారి ఎదుట బైండ్ ఓవర్ చేసినట్టుగా ఎస్సై వెంకటేష్ తెలిపారు. బైండోవర్ చేసిన అనంతరం ఎమ్మార్వో గుడుంబా అమ్మిన వారి కి ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్లు గాని ఇతర పథకాలను ఆపివేయడం జరుగుతుందని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 7 వ చిన్న నీటి వనరుల, జలాశయాల గణన కార్యక్రమాలను జిల్లా స్థాయి సమన్వయ కమిటి సభ్యులు సమర్థవంతంగా, నిర్వహించాల్సిన విధుల గురించి కలెక్టర్ వివరించారు. ఈ జిల్లా స్థాయి సమన్వయ కమిటిలో జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా రెవిన్యూ అధికారి, డి.ఆర్.డి.ఓ జిల్లా ఇరిగేషన్ అధికారి, యస్.ఈ.ఎలక్ట్రిసిటీ (ఎన్ పి డి సి ఎల్), జిల్లా భూగర్భ జలశాఖ అధికారి ఏఈ,టి.యస్.ఐ.డి.సి ,డి.టి.డి.ఓ కమిటి సభ్యులుగా, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మెంబెర్ కన్వినర్ గా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, ప్రతి మండల స్థాయిలో ఉన్న అధికారులతో సమన్వయం చేసుకుంటూ జల వనరుల గణనలో ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పాటించాలని సూచించారు. గణనలో ఉపయోగించే డేటా, పద్ధతులు, భౌగోళిక సమాచారం (జి ఐ ఎస్) ఆధారిత డేటా సేకరణ విధానం వంటి అంశాలను వివరించారు. జలాశయాల గణనలో పాల్గొనే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని, అలాగే ప్రతి దశలో పర్యవేక్షణ జరగాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ చంద్రకళ, ఎన్పిడిసిల్ ఎస్సి గౌతమ్ రెడ్డి, డిటీడీఓ సౌజన్య, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని జాతర లో దొంగలు

**సుమారు రు.10 వేల విలువ గల విద్యుత్ వైరు దొంగతనం**

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 11:** రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో గల శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి వారి జాతరలో దొంగలు పడ్డారు. సుమారు రూ. 10 వేల రూపాయల విలువగల విద్యుత్ వైర్ దొంగలించబడినట్లు అక్కడ పనిచేసే కార్మికులు తెలిపారు. మొన్నటి వరకు వారం రోజులు అంగరంగ వైభవంగా జాతర బ్రహ్మోత్సవాలు జరగగా జాతరకు ముందు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే 500 ల మీటర్లు గల త్రీ పేజ్ విద్యుత్ వైరు సోమవారం రాత్రి వరకు ఉందని మంగళవారం ఉదయం వచ్చేసరికి కనపడటం లేదని అక్కడ పనిచేసే కార్మిక సిబ్బంది తెలిపారు. సుమారు దాని విలువ రూ. 10 వేల రూపాయలు ఉంటుందని వారు అన్నారు. అయితే ప్రతి సంవత్సరం జాతర ముగిసిన అనంతరం ఇక్కడ ఎవరు ఉండరని దీంతో జాతర ప్రాంగణంలో మోటార్లు,విద్యుత్ తీగలు,విద్యుత్ దీపాలు,పైపులు ఇలా చాలా రకాలుగా ఏదో ఒకటి దోపిడీకి గురవుతున్నట్లు స్థానికులు తెలిపారు. జాతర ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే తప్ప ఈ ఆనవాయితికి తెరపడదని ప్రజలు వాపోతున్నారు.

# విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై ఫిర్యాదు

**వరంగల్ సిటీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి):**
విధి నిర్వహణలో ఉన్న పోలీస్ అధికారి పట్ల దురుసుగా ప్రవర్తించి తన విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఘటన ఏజే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం ఏజే మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న లావుద్య నరేష్ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు సోమవారం రాత్రివేళ ఇంటర్సెప్టర్ వాహనంలో పెట్రోలింగ్ చేస్తున్నారు. తనతో పాటు కానిస్టేబుళ్లు సయ్యద్ పాష, కే సురేష్ యాదవ్, డ్రైవర్ ఎండి సులేమాన్(హోమ్ గార్డ్) ను తీసుకుని నైట్ పెట్రోలింగ్ నిమిత్తం పోలీస్ స్టేషన్ నుండి బయలుదేరి వెళ్ళి కరిమాబాద్ జన్మభూమి జంక్షన్ ఏరియాలో వాహన తనిఖీ చేస్తుండగా అర్ధరాత్రి సుమారు గం.02:15 ని.ల సమయంలో, పక్క సందులో నుంచి ఒక వ్యక్తి అనుమానాస్పదంగా నడుచుకుంటూ వస్తుండగా అతనిని ఆపి నువ్వు ఎవరు, ఈ సమయంలో ఇక్కడ ఎం చేస్తున్నావు అని ప్రశ్నించగా, అతను తాగిన మత్తులో ఉండి, గొడవ పడుతూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటు దురుసుగా ప్రవర్తించి పోలీసులను దుర్భాషలాడుతూ, పైపైకి వచ్చి డ్రైవర్ సులేమాన్ ని నెట్టివేసినాడు. అలాగే ఎస్సై చేతిలో ఉన్న పోలీస్ లాటిని లాక్కొని నెట్టి వేసినాడు. ఇలా పోలీసులను అడ్డుకుని తమ విధుల ఆటంకం కలిగించినాడు. తరువాత విచారణలో అతని పేరు వివరాలు తెలుసుకొనగా జన్మభూమి జంక్షన్ ప్రాంతానికి చెందిన నవదీప్ పటేల్ అని గుర్తించారు. కావున తమ విధులకు కలిగించిన సదరు నవదీప్ పై చట్ట రిత్యా చర్య తీసుకోగలరని కోరారు.

# ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రిక ఆలయ ధర్మకర్తలకు అందజేత



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్11:**గణపురం మండలంలోని పట్టాభి రామస్వామి దేవాలయంలో జరిగే ప్రతిష్ఠాపన మహోత్సవానికి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.మంగళవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రామాలయం ధర్మకర్త జంగిల్ వెంకటేశ్వర రావు,శ్రీనివాస రావు ప్రతిష్ఠాపన ఆహ్వాన పత్రికను అందజేశారు.అదేవిధంగా పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ బూర రాజగోపాల్ గౌడ్ కు వారు ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందించారు.విశేషంగా సాగే ఈ కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు, ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. మహోత్సవం విజయవంతం కావడంతో పాటు భక్త సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నామని వారు వివరించారు. ఈ కార్యక్రమం లో ఆలయాకమిటి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు వినతి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) నవంబర్ 11,** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేయాలని మంగళవారం ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటుకు తహసీల్దార్ చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము జస్వంత్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం భూపాలపల్లి మండల అధ్యక్షునిగా మూల సంపత్ గౌడ్ నియామకం

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 11.**
మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం మండల స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి. రమణ హాజరై మాట్లాడుతూ, కల్లుగీత కార్మికుల యొక్క సంక్షేమానికి ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ మండల అధ్యక్షునిగా కొంపల్లి గ్రామానికి చెందిన మూల సంపత్ గౌడ్ ను మండల అధ్యక్షునిగా నియమించడం జరిగింది. వీరితో పాటు మిగతా కమిటీ సభ్యులకు కూడా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నిక అనంతరం మూల సంపత్ గౌడ్ మాట్లాడుతూ నా యొక్క ఎన్నికలకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు తోటి




కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఏటూరు నాగారం ప్రాంగణంమంగపేట మండలం మల్లూరు గ్రామం

## గౌరవ పాత్రికేయ విలేకరులకు ఎమ్మార్పీఎస్ సామాజిక ఉద్యమ నమస్సులు

**కన్నాయి గూడెం, నవంబర్ 11 ( ప్రజాజొౌతి):**
ఈ నెల 17న ఎమ్మార్పీఎస్ అధినేత మందా కృష్ణ మాదిగ అన్న గారి నేతృత్వంలోచలో ఢిల్లీ దళితుల ఆత్మగౌరవ నిరసన మహా ప్రదర్శన బహిరంగ సభవిజయవంతం చేయండి ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ పిలుపు గత నెల 7వ తేదీన దేశ రాజధాని ఢిల్లీ నగరంలో సుప్రీంకోర్టు లో భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ గారి పై జరిగిన దాడి ముమ్మాటికీ భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా అణగారిన వర్గాల ప్రజలు ప్రజాస్వామిక మేధావులు అంబేద్కర్ రిస్టులు ఆలోచన చేయాలని అలాగే ఈనెల 17న ఢిల్లీ నగరంలో జరుగు అణగారిన ప్రజల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన ర్యాలీ దళిత ఆత్మగౌరవ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .దేశంలో ప్రస్తుత పరిస్థితులలో ధర్మం పేరు మీద నేటి రోజులలో మనుధర్మాన్ని రాజ్యంలోకి చెప్పించే కుట్ర జరుగుతుందని ఆట్టి కుట్రలతో ఉన్నటువంటి అరాచక శక్తులను ఈ దేశానికి ప్రమాదం ఉందని గ్రహించి ఈ దేశాన్ని దేశ రాజ్యాంగాన్ని కాపాడుకునేటువంటి కార్యాచరణలో ప్రతి భారతీయులు పాలుపంచుకొని దళితుల ఆత్మగౌరవ మహాసభ బహిరంగ



సభను విజయవంతం చేస్తూ భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా సీనియర్ నాయకులు వావిలాల స్వామి మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి ఎంపెల్లి శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ కన్నయ్య గూడెం మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ ఏటూరు నాగారం మండల అధ్యక్షులు ఏం పెల్లి జాషువా మాదిగ శంకరాజు పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు ఆతుకూరి బిక్షపతి మాదిగ మాదిగ దండోరా అనుబంధ

# వైద్యులు నిబంధనల మేరకు చికిత్స అందించాలి



**వరంగల్ సిటీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి):**
గుర్తింపు పొందిన వైద్యులు నిబంధనల మేరకే చికిత్సలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి సాంబశివరావు అన్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ క్లినిక్ లో గర్భిణీ స్త్రీలకు ఆశాస్త్రీయంగా పరీక్షలు చికిత్సలు అందిస్తున్నారని పత్రికలో వచ్చిన "గోలీలతో గోల్మాల్ " అనే శీర్షిక కు స్పందించిన ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్ నేతృత్వంలో ఇంటలిజెన్స్ ఎస్సై ఆధ్వర్యంలో ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్టి అంశానికి సంబంధించి ఆయుష్ డిపార్ట్మెంట్ ఆర్ డి డి అభిప్రాయం తెలుసుకోవడానికి కొంత సమయం అవసరం ఉన్నందున పూర్తి నివేదికను అధికారులకు త్వరలో అందిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం లేని ప్రైవేట్ దవాఖానాలు నడపరాదని మరియు అల్లోపతి వైద్యులు వారికి సంబంధించిన వైద్యం అందించాలని, ఆయుష్ డిపార్ట్మెంట్ వైద్యులు వారికి సంబంధించిన వైద్యము అందించాలని అన్నారు. అలాకాకుండా దీనికి విరుద్ధముగా ఎవరైనా వైద్యులు ప్రజలకు చికిత్సలు అందించి ఇబ్బందులకు గురి చేస్తే వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్, ఇంటెలిజెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్ డి కంప్యూటర్ నాగరాజు, పిహెచ్ఎన్ మనోజ పాల్గొన్నారు.

# ప్రమాదంలో మరణించిన దేవరాజుకు స్నేహితుల సాయం

**-1,20,000/అద్విక పేరుతో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ**



స్నేహబంధం విలువను నిలబెట్టిన ఈ చర్యకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

**ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి, మండలం సూరారం గ్రామానికి చెందిన బాసుమల్ల దేవరాజు ఇటీవల జరిగిన బస్సు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి కష్టాల్లో పడింది. ఈ నేపథ్యాన్ని గమనించిన దేవరాజు చిన్ననాటి స్నేహితులు కార్మెల్ కాన్వెంట్ హైస్కూల్, ఎల్కతుర్తి 2012%-%13, 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు కుటుంబానికి అండగా నిలిచారు.దేవరాజు కుమార్తె బాసుమల్ల అద్విక భవిష్యత్తు కోసం స్నేహితులు కలిసి ?1,20,000/- (ఒక లక్ష ఇరవై వేల రూపాయలు) సేకరించి, అద్విక పేరుతో పోస్టాఫీసులోని సుకన్య సమృద్ధి యోజన ఖాతాలో జమ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరాజు కుటుంబ సభ్యులు బాసుమల్ల శ్రావణి, కుమార్తె అద్విక, స్నేహితులు మరుపాక సందీప్, మద్దెల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రేట్ గ్రహీత నేరెళ్ల రామకృష్ణ కు సన్మానం



**టేకుమట్ల నవంబర్ 11 ప్రజాజ్యోతి న్యూస్ :**
మండలంలోనిబోర్నపల్లిగ్రామానికిచెందిన జన హృదయ నేత బహుజనులముద్దుబిడ్డనేరెళ్లరామకృష్ణగౌడ్డాక్టరేట్అవార్డుఅందు కున్న సందర్భంగా బోర్నపల్లి గ్రామప్రజలుమర్యాదపూర్వకంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినారు.బొర్నాపల్లి గ్రామంమారుమూల పల్లె నుండి కుల మతాలకు అతీతంగా మానవసేవే మాధవసేవగా కార్యక్రమాలు నిర్వహించేవారు.వారి కార్యక్రమాలను గుర్తించి నేరెళ్ల రామకృష్ణ కు డాక్టర్ రేట్ అవార్డు అందజేసినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నటువంటి బోర్నపెల్లి గ్రామ ప్రజలకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు,అభిమానులకు ప్రతి ఒక్కరికి నేరెళ్ల రామకృష్ణగౌడ్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్చి నిర్మాణ జాప్యం పై దేవాదాయ శాఖ కమిషనర్ ఆగ్రహం

**డిసెంబర్ లోగ ఆర్చి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశం- అలసత్వం చేస్తే చర్యలు తప్పవు.**

**రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ హరీష్.**



**కాళేశ్వరం, నవంబర్ 11.ప్రజాజ్యోతి:**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని గోదావరి మెయిన్ ఘాట్ వద్ద నిర్మిస్తున్న ఆర్చి నిర్మాణ పనుల్లో జాప్యం పట్ల దేవాదాయ శాఖ ఇంజినీరింగ్ అధికారులపై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, దేవాదాయశాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి సరస్వతి ఘాటును సందర్శించారు.కాళేశ్వరం ఆలయ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.అభివృద్ధి పనుల్లో అలసత్వము చేస్తున్న అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. తాను డిసెంబర్ లో మళ్ళీ వస్తానని అప్పటి వరకు పనులు పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
దేవాలయ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై షెడ్యూల్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా చేపట్టిన ఆర్చి నిర్మాణం ఇంతవరకు పూర్తి చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి పనులు ప్రతిష్టాత్మకమైనవని, భక్తుల నమ్మకానికి భంగం కలగకుండా అత్యుత్తమ నాణ్యత పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. పనుల్లో వేగం, పారదర్శకత తప్పనిసరి ఉండాలని నిర్లక్ష్యం చూపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హరీష్ స్పష్టం చేశారు.



# రామప్పలో బాంబు డాగ్ స్క్వాడ్ తనిఖీలు



**వెంకటాపూర్/ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ఢిల్లీ ఎర్రకోటలో జరిగిన పేలుడు నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసు యంత్రాంగం అలెర్ట్ అయింది.కేంద్ర భద్రత, నిఘా విభాగం సూచనల మేరకు మంగళవారం సాయంత్రం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ప్రపంచ ప్రఖ్యాత రామప్ప దేవాలయం వద్ద బాంబు స్క్వాడ్ తో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించారు. పోలీసు జాగిలం,మెటల్ డిటెక్టర్ తో పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. పర్యటకుల రాకపోకలు, అనుమానితుల కదలికపై ప్రత్యేకంగా నిఘా పెట్టారు. కాగా రామప్ప దేవాలయంతో పాటు చెరువు వద్ద టూరిస్ట్ పోలీసులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అయినప్పటికీ ములుగు జిల్లా పోలీస్ యంత్రాంగం జిల్లాలో ఉన్న ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డాగ్ బాంబు స్క్వాడ్ తో తనిఖీలు చేపట్టారు.

# అనాథలకు దుప్పట్ల పంపిణీ



**వరంగల్ సిటీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి):**
సనాతన హిందూ సేవా సమితి వారి 128 వ సేవా కార్యక్రమం లో భాగంగా దుప్పట్లు పంపిణీ చేశారు. మంగళవారం నగరంలో చలికాలంలో ఎటువంటి ఆధారం లేక రోడ్లపై ఫుట్ పాత్ మీద, బస్టాండ్, రైల్వే స్టేషన్ ఆవరణలో నిద్రించే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వరంగల్ నగరం లోని పలు ప్రాంతాల్లో తిరుగుతూ సుమారు 50 మందికి దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమం లో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, సలహాదారు అంచూరి వేణు గోపాల్, ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, పెరుమాండ్ల శ్రవణ్, చందా రమేష్, మేరుగు కరుణాకర్, దిడ్డి మోహన్, దమరకొండ పూర్ణ, మందాటి భారత్ పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శించుకున్న ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్,దేవాదాయ కమిషనర్ హరీష్



**కాళేశ్వరం నవంబర్ 11, ప్రజాజ్యోతి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో ని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, థర్మల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి లు దర్శించుకున్నారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు ఆలయం ముందుకు రాగానే ఆలయ అర్చకులు దేవాదాయ శాఖ అధికారులు మేళ తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, శివానంద దేవి ఆలయంలో అర్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి మహదాశిర్వాదాన్ని చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారివెంట వెంట దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సంధ్యారాణి, ఆలయ ఈవో మహేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు .



# పగడాల పరామర్శ






పరకాల నవంబర్ 11 (ప్రజా జ్యోతి): నడి కూడ మండలం వరికోలు గ్రామానికి చెందిన బాలుకు చంద్రయ్య వైష్ణవి రామంచ శాంతమ్మ కుటుంబాలను మంగళవారం బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గ కంటెస్టెంట్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నడికుడ మండల అధ్యక్షుడు ఎరుకల దివాకర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రాజిరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రవీందర్ యాదవ్, పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి , మండల ఉపాధ్యక్షులు మూల తిరుపతి, మాజీ సర్పంచ్ శివ కుమార్, ఆకునూరి రమేష్ , అల్లం వజ్రం, సల్లల సురేష్, బండి రామ్ ప్రసాద్ గ్రామ ఇంచార్జీ జవ్వాజి రమేష్, యువ నాయకులు తాళ్లపెల్లి హరిక్రిష్ణ, బూత్ అధ్యక్షులు జవ్వాజి శ్రీకాంత్, దొగ్గేల వంశీ, తవిటి రాజ్ కుమార్, జవ్వాజి రాజ్ కుమార్, చెక్క మల్లయ్య, జవ్వాజి రాజయ్య, ఒరుగంటి సదయ్య , దొగ్గేల జోగులు , దొగ్గేల సాంబయ్య, ఒనపాకాల నరేష్, దొగ్గేల లచయ్య తదితరులు, కార్యకర్తలు అధిక సంఖ్యలు పాల్గొన్నారు.

# మాధవసేవగా - సర్వప్రాణి సేవ

**శ్రీ ఆత్మలింగేశ్వర దేవస్థానం అర్చకులు రేణుకాస్వామికి సన్మానం**



ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజా జ్యోతి):ఎల్కతుర్తి మండలం సూరారం(గుడిబండపల్లి) గ్రామంలో శ్రీ ఆత్మలింగేశ్వర దేవస్థానం లో మంగళవారం(శ్రీ భగవద్రా మానుజాచార్యుల ఉపదేశాల స్ఫూర్తితో మాధవసేవగా సర్వప్రాణి సేవ లక్ష్యాన్ని ఆచరణలో పెట్టడం లక్ష్యంగా వికాస తరంగిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య సేవగా భగవత్, భాగవత సేవ" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో శ్రీ ఆత్మలింగేశ్వర దేవస్థానం అర్చకులు శ్రీ సిద్ధాంతి రేణుకాస్వామికి సన్మాన కార్యక్రమం నిర్వ హించారు.సమానత్వంతో కూడిన ధార్మిక జీవనాన్ని ప్రజల్లో విస్తరింపచేసిన దయాసముద్రుడు శ్రీ రామానుజాచార్యుల బోధనలను స్ఫూర్తిగా తీసుకొని, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి ఆధ్వర్యంలో 108 దివ్యదేశాలతో కూడిన సమతామూర్తి శ్రీ రామానుజాచార్యుల దివ్య విగ్రహాన్ని స్థాపించడం విశేషమైంది. ఈ మహాకార్యాన్ని స్మరించుకుంటూ, 2025 అక్టోబర్ 22 నుండి 25 వరకు శ్రీరామనగర్‌లో నిర్వహించే 69వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని వికాసతరంగిణి సంకల్పించింది.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం, శాస్త్రోక్త పద్ధతిలో ఆరాధన జరగని చిన్న చిన్న దేవాలయాల్లో భక్తులకు భగవత్సేవ, భాగవతసేవను సక్రమంగా అందించడం. ఆగమ శాస్త్రాలు నిర్వహణ లోనూ, ఆరాధన లోనూ అర్చకులపాత్ర ఎంతో ప్రధానమైనదన్న భావనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దారు. పెద్ద పెద్ద దేవాలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ, శాస్త్రోక్త ఆరాధనను ప్రజలకు చేరవేయాలన్నది ఈ సేవా కార్యం యొక్క ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ సిద్ధాంతి రేణుకాస్వామి, శివాలయ కమిటీ సభ్యులు,టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్,సుందర్ రావు, రాజేందర్, సుధాకర్ రోజా,అరుణ, శోభా, కవితా రెడ్డి, పద్మ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**-వాహనాలకు సంబంధించి పత్రాలు ఉంచుకోవాలి -సరైన పత్రాలు లేనిచో చాలన్ తప్పవు పోలీస్ బృందం**



ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వాహన యజమానులు వాహనాలకు సంబంధించిన పత్రాలను బండిలోనే ఉంచుకోవాలని స్థానిక ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిలో మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగాఏఎస్ఐ లు ఉబేదుల్లా, శంకర్ తనిఖీలో భాగంగా ప్రతిరోజు వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు సరైన పత్రాలు లేకుండా నడిపే వారికి అవగాహన కల్పించడంతోపాటు అపరాధ రుసుము విధిస్తామన్నారు ద్విచక్ర వాహనాలపై వెళ్లే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ తలకు గాయాలు కాకుండా కాపాడుతుందన్నారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అధికారులు తెలిపే సూచనలను చులకనగా చూడకుండా బాధ్యతగా సూచనలు స్వీకరించడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు సీట్ బెల్ట్ హెల్మెట్ ప్రాణానికి అండగా నిలబడతాయన్నారు. ప్రతిరోజు వాహనా తనిఖీ నిర్వహించి వాహనాదారులను ఇబ్బందులు గురి చేయడం తమ లక్ష్యం కాదని ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించడం కోసం పోలీస్ శాఖ చేస్తున్న ప్రయత్నాలన్నారు. తల్లిదండ్రులు ప్రధానంగా మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్లు వాహనాలు తోలుతూ ఏదైనా ప్రమాదాలకు గురైతే తల్లిదండ్రుల పై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహా రుద్ర యాగంలో పాల్గొని స్వామి వారి కటాక్షం పొందాలి"

**మహా రుద్ర యాగం విజయవంతం చేయాలి**

**ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, కమిటీ చైర్మన్ ఎర్ర లక్ష్మన్న**



పరకాల, నవంబర్ 11,(ప్రజా జ్యోతి): పరకాల ప్రముఖ క్షేత్రమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 17న (సోమవారం) జరగనున్న మహా రుద్ర యాగాన్ని ప్రజల అందరి సహకారంతో విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, యాగ కమిటీ చైర్మన్ ఎర్ర లక్ష్మన్న పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం మంచినీరు, టాయిలెట్లు, అన్నదానం వంటి అన్ని వసతులు కల్పించామన్నారు. కనివిని ఎరుగని రీతిలో జరుగుతున్న ఈ మహా రుద్ర యాగాన్ని భక్తులు వీక్షించి ఆ దైవానుగ్రహం పొందాలని కోరారు.

**యాగశాల సదుపాయాలు పరిశీలన:**మహా రుద్ర యాగశాల నిర్మాణ పనులను పరకాల ఆర్డీఓ డాక్టర్ నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కే. సుష్మ, సీఐ వి. క్రాంతికుమార్, అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్ల ఏర్పాట్లు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించారు. అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ ఇంజన్‌ను ట్రయల్ రన్ చేసి సదుపాయాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రుద్రయాగ కమిటీ కన్వీనర్ గందె రవి, కోశాధికారి భద్రయ్య, కో కన్వీనర్ ఆముదాలపెల్లి అశోక్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, చిట్టి రెడ్డి వెంకటరెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లి గ్రామ రోడ్ దుర్ధశపై గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు

**దళితరత్న అవార్డు గ్రహీత రేణికుంట్ల సాంబయ్య**



ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత రేణికుంట్ల సాంబయ్య హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌కి ఫిర్యాదు అందజేశారు. దండేపల్లి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు, అక్కడి నుండి ఎస్సీ (పంబాల) వాడ మీదుగా,ఎల్కతుర్తి కాకతీయ కాలువ వరకు కనెక్ట్ అయ్యేదారి ప్రస్తుతం పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితిలో ఉందని తన దరఖాస్తులో పేర్కొన్నారు.ఇటీవల కురిసిన వర్షాల వల్ల మట్టి రోడ్ పూర్తిగా చీలిపోగా,కంకరమట్టి పొలాల లోనికి కొట్టుకు పోవడంతో అనేక పెద్ద గుంతలు ఏర్పడ్డాయని తెలిపారు. ఒక్కో గుంత సుమారు 2 గజాల లోతు,3 గజాల పొడవు కలిగి ఉండటం వల్ల రహదారి పూర్తిగా వాడుకకు అనర్హంగా మారింది అని సాంబయ్య వివరించారు.ప్రస్తుతం దండేపల్లి సూరారం, పోలాలపల్లె, ఎల్కతుర్తి గ్రామాల రైతులు పంటలు కోయడానికి,ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు,ద్విచక్ర వాహనాలు కూడా ఈ రోడ్డు మీదుగా వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కాలినడకన వెళ్లడానికే కూడా ప్రమాదం ఉన్న స్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.వెంటనే సంబంధిత అధికారుల దృష్టిని ఈ సమస్యపై నిలిపి, రహదారిని తక్షణమే మట్టి రోడ్డుగా సరిదిద్దాలని సాంబయ్య గ్రీవెన్స్ సెల్‌లో దరఖాస్తు చేశానని తెలియచేశారు.

# పిహెచ్‌సీలో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



నెక్కొండ, నవంబర్ 11 (ప్రజా జ్యోతి): నెక్కొండ మండల అభివృద్ధి అధికారి యసం లావణ్య మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందజేయడంలో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య సిబ్బంది అంతా సమన్వయంతో పనిచేయాలని, ముఖ్యంగా ఆసుపత్రి ప్రాంగణంలో పరిశుభ్రతపై దృష్టి సారించాలని ఎంపీడీవో ఆదేశించారు. రోగులకు మెరుగైన వాతావరణం, సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# డిబిఎల్ కంపెనీ టిప్పర్ డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన

**పాల్గొన్న సీఐ పులి రమేష్ ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్**



**ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని డిబిఎల్ రోడ్డు వర్క్స్ కంపెనీ పి ఆర్ ఓ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ ఎస్సై అక్కినపల్లి ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది కలిసి డ్రైవర్లకు రోడ్డు భద్రత సూచనలు అందించారు. డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు వాహన పత్రాలను కలిగి ఉండాలని నిర్ణీత యూనిఫారం ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఓవర్ స్పీడ్ ఓవర్ లోడ్ చేయరాదని వాహనాల సురక్షిత ప్రయాణం అన్నింటికంటే ముఖ్యమని వివరించారు. ఏదైనా అప్రమత్త పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి డ్రైవర్ కూడా భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు, డిబిఎల్ సంస్థ ఉద్యోగులు టిప్పర్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య సేవగా, భగవత్ భాగవత సేవ

**-శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు సదా నిరంజన్ కు ఘన సన్మానం**



**ఎల్కతుర్తి నవంబర్ 11 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో శ్రీ భగవద్రా మానుజాచార్యులు ఉపదేశాల స్ఫూర్తితో మాధవసేవగా, సర్వ ప్రాణిసేవ లక్ష్యాన్ని ఆచరణలో పెట్టడం లక్ష్యంగా వికాస తరంగిణి సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆచార్య సేవగా భగవత్ భగవత సేవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంలో శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు శ్రీ సిద్ధాంతి నిరంజన్ కి ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సమాన కూడిన ధర్మిక జీవనాన్ని ప్రజల్లో విస్తరింపజేసిన దయాసముద్రుడు శ్రీ రామానుజాచార్యుల బోధనలను స్ఫూర్తిగా తీసుకొని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో 108 దివ్య దేశాలతో కూడిన సమతామూర్తి శ్రీ రామానుజాచార్యుల దివ్య విగ్రహాన్ని స్థాపించడం విశిష్టమైంది ఈ మహాకార్యాన్ని స్మరించుకుంటూ 2025 అక్టోబర్ 22 నుండి 25 వరకు శ్రీ రామ నగర్ లో నిర్వహించే 69వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని వికాస తరంగిణి సంకల్పించింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం శాస్త్రోక్త పద్ధతిలో ఆరాధన జరగాని చిన్నచిన్న దేవాలయాల్లో భక్తులకు భగవతోత్సవ భగవత సేవను సక్రమంగా అందించడం. ఆగమ శాస్త్రాలు నిర్వాహన లోను ఆరాధనలోను అర్చకుల పాత్ర ఎంతో ప్రధానమైన దన్న భావనతో ఈ కార్యక్రమాన్ని రూపుదిద్దారు. పెద్ద పెద్ద దేవాలయాలు లేని గ్రామీణ ప్రాంతాల్లో శాస్త్రీయ శాస్త్ర ఆరాధనను ప్రజలకు చేరవేయాలన్నది ఈ సేవా కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ సిద్ధాంతి సదా నిరంజన్ తో పాటు శివాలయ కమిటీ చైర్మన్ గంజి భువన ఋషి, కోడెం రమేష్, సుందర్ రావు, రాజేందర్, రోజా, అరుణ, శోభ, కవిత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను పరిష్కరించాలి

**ఎమ్మార్వో,ఆర్డీవో లను ఆదేశించిన కలెక్టర్ స్నేహ శబరీష్**






**హనుమకొండ 11 నవంబర్ (ప్రజాజ్యోతి):** రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తహసీల్దార్లు, ఆర్డీవోలను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అన్ని మండలాల తహసిల్దార్లతో రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యల నిమిత్తం వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవడంతో పాటు సాదాబైనామా దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ప్రతిరోజు ప్రతి మండలం నుండి కనీసం 50 దరఖాస్తులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా సాదాబైనామా దరఖాస్తులను కూడా పరిష్కార నిమిత్తం ఆర్డీవోలకు ఆన్లైన్ ద్వారా పంపించాలని తహసిల్దార్లను ఆదేశించారు. తాసిల్దారుల నుండి వచ్చిన సాదాబైనామా దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు

# జేఎన్ఎస్ లో రెండో రోజు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ



**హనుమకొండ 11 నవంబర్ (ప్రజాజ్యోతి):** హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ మంగళవారం రెండో రోజు కొనసాగింది. ఆర్మీ నియామకాలలో భాగంగా ఆర్మీ అధికారులు రిక్రూట్మెంట్ కు హాజరైన అభ్యర్థులకు రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలు నిర్వహించారు. నిజామాబాద్ మెదక్ సంగారెడ్డి రంగారెడ్డి జిల్లాలకు చెందిన అభ్యర్థులు ఆర్మీ నిర్వహించిన పరీక్షల్లో 800 మంది ఉత్తీర్ణులు కాగా ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీలో 562 మంది అభ్యర్థులు హాజరయ్యారు. హాజరైన అభ్యర్థులకు ఆర్మీ అధికారులు రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షలను నిర్వహించారు. అదేవిధంగా సోమవారం రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్ పరీక్షల్లో పాల్గొన్న అభ్యర్థులకు ఆర్మీ అధికారులు మెడికల్ ఎగ్జామినేషన్ చేశారు.

# ఎస్ఐఆర్ పై సమావేశం

**రాజకీయ పార్టీలప్రతినిధులతో**



**హనుమకొండ 11 నవంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ 2002 సంవత్సరంలో నమోదైన ఓటర్ల జాబితాను ప్రస్తుతం ( 2025) ఉన్న ఓటర్లతో పాటు వారి సంతానంలో ఉన్న ఓటర్లను స్పెషల్ ఎంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్ )లో సరిపోల్చడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు/ ఈఆర్వోలు, అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో రానున్న రోజుల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టనున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేయడం, చనిపోయిన ఓటర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించడం, ఓటర్ల జాబితాలో ఓటర్ల వ్యక్తిగత వివరాల్లో అవసరమైన సవరణలు చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సజావుగా సాగాలంటే బూత్ లెవెల్ అధికారులతో పాటు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించే బూత్ లెవెల్ ఏజెంట్ల ఆవశ్యకత ఉందన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్ల నిర్ణీత జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు/ ఈఆర్వోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుసుమ శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, నాగవెల్లి రజనీకాంత్, బి. ప్రవీణ్ కుమార్, ఎండి.నేహాల్, తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన సోదా

**పరకాల నవంబర్ 11 ప్రజా జ్యోతి:** మంగళవారం పరకాల మున్సిపల్ రెండో వార్డులో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ సోదరుడు కీ,,శే,,బొచ్చు సారంగపాణి ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీ సోదా రామకృష్ణ , సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్ ఒంటేరు సారయ్య, నల్లెల్ల అనిల్ కుమార్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయకులు బొచ్చు మోహన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం పీఆర్సీని ప్రకటించి వెంటనే అమలు చేయాలి

**- నగదు రహిత వైద్య పథకాన్ని అందించాలి- ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి**

**- టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ డిమాండ్**



**వరంగల్ సిటీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఖిలా వరంగల్ మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని పాఠశాలలు సందర్శించి సమస్యల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వేతన సవరణకై ఇచ్చిన ప్రతిపాదనల ఆధారంగా పే రివిజన్ కమీషన్ రూపొందించిన పిఆర్సి రిపోర్టును ప్రభుత్వం వెంటనే ప్రకటించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో దాటవేత ధోరణిని ప్రదర్శిస్తున్నదని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల పెండింగ్, ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. 317 జిఓ. ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు 3 సంవత్సరాల తాత్కాలిక బదిలీ కోసం విడుదల చేసిన 190 జిఓ లో మార్పులు చేయాలని, ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ జిఓ.25 ప్రకారం చేయాలనే నిబంధనలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించే హెల్త్ కార్డులను వెంటనే మంజూరి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. పాఠశాలల పనివేళల్లో ఉపాధ్యాయులను తరగతి బోధనకు దూరం చేసే విధంగా నిర్వహించే వృత్యంతర శిక్షణలను నిలిపివేయాలని, వేసవి సెలవుల్లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లాల్లో విద్యారంగానికి సంబంధంలేని, అర్హతలు లేని అధికారులను జిల్లా విద్యాధికారులుగా నియమించడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలల సందర్శన కార్యక్రమంలో టిపిటిఎఫ్ వరంగల్ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి పి మనోజ్,జిల్లా కార్యదర్శి, బి. పూర్ణచందర్, ఖిలా వరంగల్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి జి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురండి

**- నగర మేయర్ గుండు సుధారాణి- పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ**



**వరంగల్ సిటీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి):** బయో కంపోస్ట్ ప్లాంట్ ను అందుబాటులోకి తీసుకురావాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం పోతన నగర్ లో గల సెకండరి ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి సమర్థ నిర్వహణకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్లో అన్ని కంటైనర్లు సమర్థవంతంగా పనిచేస్తున్నాయో లేదో అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరమ్మతులకు గురైన కంటైనర్లను కాంట్రాక్టర్ల ద్వారా రిపేరింగ్ లు చేయించేలా చూడాలని, చెత్తను తరలించిన తర్వాత ట్రాన్స్ ఫర్ స్టేషన్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. ఇదే ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వాటర్ షెడ్డు ను పరిశీలించి అట్టి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి వాహనాలు శుభ్రం చేసుకోవడానికి వీలుగా ర్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. చెత్త సేకరణ, వాహనాల తరలింపు, విధులు ముగిసిన వెంటనే ఇక్కడే వాహనాలను శుభ్రపరుచుకునేలా చూడాలని తెలిపారు. విండ్రో కంపోస్ట్ ఏర్పాటు చేసిన షెడ్డును పరిశీలించి బయో కంపోస్ట్ ప్లాంటును త్వరలో అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఈ ఈ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్ల పంపిణీ







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 11,(ప్రజా జ్యోతి):** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున టిబి (క్షయ) వ్యాధిగ్రస్తులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు స్వయంగా కిట్లను బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ "ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" లో భాగంగా హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ తరపున 30 మంది టిబి బాధితులకు ఉచిత న్యూట్రిషన్ కిట్లు (పౌష్టికాహార పదార్థాలు, కోడిగుడ్లు, నిత్యావసర సరుకులు) అందజేసినట్లు తెలిపారు. జులై నెల నుండి ఆరు నెలల పాటు ప్రతి నెలా 30 మందికి ఇలాంటి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ కొనసాగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా టిబి నివారణాధికారి శ్రీమతి కె. హిమబిందు, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు జి.ఆర్.కే ఫౌండేషన్ అండ

**- టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లింపు**



**వరంగల్ సిటీ, నవంబర్ 11(ప్రజాజ్యోతి):** పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు జి ఆర్ కె ఫౌండేషన్ ముందుకు వచ్చింది. నగరంలోని శివనగర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే 60 మంది టెన్త్ క్లాస్ విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లిస్తూ ఫౌండేషన్ నుంచి చెక్కును అందించారు. ఈ సందర్భంగా జి ఆర్ కె ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ తమవంతు సాయంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. అంతేకాదు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల విద్యార్థులకు చేస్తున్న సేవలను ప్రేరణగా తీసుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థాయికి ఎదగాలని గంట రవికుమార్ ఆకాంక్షించారని, చదవుకు పేదరికం అడ్డుకారాదని, నిరుపేద విద్యార్థుల్ని ఆదుకునేందుకు తనవంతు సహకారం చేస్తానని, జి ఆర్ కె ఫౌండేషన్ కూడా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. శివనగర్ పాఠశాల టెన్త్ విద్యార్థుల ఫీజు చెల్లించేందుకు సంబంధిత చెక్కును పాఠశాల హెచ్ఎం నరేందర్కు అందించినట్లు తెలిపారు. అదేవిధంగా డిసెంబర్ 1వ తేదీ నుండి 8, 9, 10వ తరగతులు చదివే పేద మరియు ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ట్యూషన్ కి శ్రీకారం చుట్టారని జి ఆర్ కే ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కందుకూరి విజయ్ కుమార్, సామల శ్రీనివాస్, పాలకుర్తి విక్రమ్ గౌడ్, కాశీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), నవంబర్ 11:** లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి ఆధ్వర్యంలో బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వైద్య విద్యార్థి అల్లం శ్రీహర్షిణి కి పుస్తకాల కొరకు 15000/- రూపాయల పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డా. టి వెంకటేశ్వర్ రావు ఆర్థిక సహాయం అందజేశారు. బందంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని అల్లం శ్రీహర్షిణి గత సంవత్సరం నీట్ లో ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రభుత్వ వైద్య కళాశాల, మంచిర్యాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరంలో చేరింది. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న వారి కుటుంబం అమ్మాయికి బుక్స్ కొనుగోలు చేయుట కొరకు లయన్స్ క్లబ్ అఫ్ పెద్దపల్లి యొక్క చార్టర్ ప్రసిడెంట్ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ డా. టి వెంకటేశ్వర్ రావు ను సహాయం అర్థించగా వారు లయన్స్ భవన్ అప్పన్నపేట లో 15,000/- రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో రిజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక్, క్లబ్ ప్రసిడెంట్ బోడకుంట రాంకిషన్, సెక్రెటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ట్రెజరర్ లయన్ కళాషికం మహేందర్ రావుతోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు బండి సంజయ్ చేయూత

**-12,292 మంది విద్యార్థులకు పరీక్ష ఫీజు చెల్లింపు**

**ఇల్లందకుంట,నవంబర్11 ( ప్రజాజ్యోతి ):** కేంద్ర సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ కుమార్ తన జీతం డబ్బులను పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజుకు కోసం ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు చెక్కు ద్వారా అందజేసినట్లు, ఇల్లందకుంట మండల బిజెపి సీనియర్ నాయకులు మట్ట పవన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో చదువుతున్న 12,292మందికి విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లకు మంత్రి బండి సంజయ్ తమ జీతం డబ్బులను చెక్కు ద్వారా అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులకు సైతం సైకిలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు, రాబోయే సంవత్సరంలో కూడా మోదీ కిడ్స్ పేరుతో ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న పిల్లలందరికీ స్కూల్, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు వాటర్ బాటిల్స్ అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఉమ్మడి జిల్లాల విద్యార్థుల తరపున మంత్రి బండి సంజయ్ కుమార్ కి మట్ట పవన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.